క్లుప్తంగా

అందుబాటులో బత్తాయి, నిమ్మ మొక్కలు

కొండమల్లేపల్లి : మండలంలోని చిన్న అడిశర్లపల్లిలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన పరిశోధన కేంద్రంలో బత్తాయి, నిమ్మ మొక్కలు అందుబాటులో ఉన్నట్లు ఉద్యానవన పరిశోధకులు డాక్టర్ రాజాగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాత్పుడి రంగాపురి, నిమ్మ అంటుపై అంటుకట్టిన బత్తాయి రూ.15వేల మొక్కలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఒక్కొక్క మొక్క .110, అలాగే నిమ్మ రకాలైన బలాజీ, పొట్టూరి సెలక్షన్ అనే రెండు నిమ్మరకాలు మొక్క దశలో ఉన్నాయని, ఒక్కో నిమ్మ మొక్క రూ.50 అని తెలిపారు. పండ్ల తోటలను సాగు చేసే రైతులు తమ పేర్లను ఉద్యాన కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోసుకోవాలని సూచించారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా భరత్‌రెడ్డి



మిర్యాలగూడ టౌన్ : బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన దాయం భరత్‌రెడ్డిని నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా భరత్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : గిరిజనులు ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ సందర్భంగా మంగళవారం దామరచర్ల మండలంలోని కేజేఆర్ కాలనీలో సిద్దు యువసేన ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గిరిజన మహిళలకు చీరలను ందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

హాలియా : అనుముల మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని, ఎన్ఆర్ఐ డాక్టర్ శ్వేత మంగళవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత తల్లిదండ్రులు పెదవెల్లి సాంబశివరావు, విజయకుమారి, ఉపాధ్యాయులు గడ్డం శ్యాం ప్రసాద్, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, మధు, ఉమాదేవి, మహమ్మద్ మోహినుద్దీన్, ఉన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లకు శిక్షణ



బీసీ గురుకులంలో కేడెట్లకు శిక్షణ ఇస్తున్న ఎన్‌సీసీ అధికారులు

నాగార్జునసాగర్ : మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో నూతనంగా ఎంపికైన నేషనల్ క్యాడెట్ కాప్స్ (ఎన్‌సీసీ)భారత సాయుధ దళాల యువ విభాగం వారికి మంగళవారం సంబంధిత అధికారులు శిక్షణ నిచ్చారు. ఎన్‌సీసీ యొక్క ముఖ్య ఉద్దేశం, ఇందులో నేర్చుకోవాల్సిన విషయాలను హవల్దారులు మణిదీప్‌సింగ్, ఇబ్రాహీంలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండి అపహరణ

మిర్యాలగూడ టౌన్ : ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో నాలుగు తులాల బంగారం, పది తులాల వెండి చోరీ జరిగిన ఘటన మండలంలోని అవంతీపురంలో మంగళవారం చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ కె. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన చేపూరి రవీంద్ర అనే వ్యక్తి తన కుమార్తెను హైదరాబాద్‌లో కళాశాలకు పంపించేందుకు ఈనెల 22న వెళ్లాడు. అతడి భార్య చేపూరి అశ్వీని తన కుమారుడు మణికంఠను తీసుకొని మిర్యాలగూడకు వచ్చింది. తిరిగి రాత్రి ఇంటికి రాగా తాళం పగులకొట్టి ఉండటంతో ఆందోళన చెందిన బాధితురాలు ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలు కూడా పగులకొట్టి ఉన్నాయి. ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో బీరువా లాకర్ తీసి చూడగా బీరువాలో ఉన్న 4తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండితో పాటు లక్ష 81 వెయ్యి రూపాయలు కూడా చోరికి గురయ్యాయి. దీంతో బాధితురాల మంగళవారం రాత్రి మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలి

- సీసీ రోడ్లు, డ్రెయినేజీలు లేక అవస్థలు పడుతున్నాం
- దోమలు, కుక్కల బెడద నుంచి కాపాడాలి
- 'సాక్షి' ఫోన్ ఇన్‌కు ఫిర్యాదుల వెల్లువ
- సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్న మున్సిపల్ కమిషనర్



'సాక్షి' ఫోన్ ఇన్‌లో సమస్యలను విని నోటు చేసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ

హాలియా : మున్సిపాలిటీలోని పలు కాలనీలో డ్రైయినేజీలు సక్రమంగా లేక మురుగుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పట్టణంలోని పలు వార్డులో సీసీ రోడ్లు లేకపోవడంతో కొద్దిపాటి వానొచ్చిన మట్టి రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో మురుగు చేరి దుర్వాసన వస్తోంది. బురద వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంది. పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలంటూ మున్సిపల్ కమిషనర్ ఎండీ. మున్వర్ అలీకి ప్రజలు విజ్ఞప్తి చేశారు. హాలియా మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై మంగళవారం 'సాక్షి' మున్సిపల్ కమిషనర్ తో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు ఫోన్ ద్వారా చెప్పిన సమస్యలను వారి కాలనీ పేర్లను కమిషనర్ నోట్‌బుక్‌లో రాసుకొని ప్రజలు లేవనెత్తిన పలు సమస్యలకు ఆయన సమాధానం చెప్పారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు.

ప్రశ్న : 4వ వార్డు వీధిలో వర్షాలతో మట్టిరోడ్డు గుంతలమయంగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. ఖాళీ స్థలాల్లో కంపచెట్లు ఎక్కువగా పెరిగాయి. దీంతో దోమలు వృద్ధి చెందాయి. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు సక్రమంగా లేవు.

–కాశయ్య, లింగయ్య, సంతోష్, సాయిప్రతాప్‌నగర్, వెంకట్రాంరెడ్డి, వెంకటేశ్వర్లు,

కమిషనర్ : తక్షణమే మట్టితో పూడ్చిపించి గుంతలు లేకుండా చూస్తాం. ఖాళీ స్థలాలు ఉన్న యజమానులకు నోటీసులు ఇచ్చి చెట్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. దోమల నివారణకు ఫాగింగ్ చేపడుతాం. చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. సీసీ రోడ్ల నిర్మాణానికి పాలకవర్గం దృష్టికి తీసుకెళ్తాం.

ప్రశ్న : అనుములలోని కోటయ్య వాటర్ ప్లాంట్ వద్ద నీరు నిల్వ ఉండి రోడ్డంతా బురదమయం అయింది. దీంతో వీధిలో నడవటానికి వీలు లేకుండా ఉంది.

–యాట యాదగిరి, 8వ వార్డు

కమిషనర్ : మున్సిపల్ సిబ్బందిని వాటర్ ప్లాంట్ వద్దకు పంపి సమస్యకు గల కారణాలను తెలుకొని రోడ్డుపై నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : గణేష్ భవన్ హోటల్ ఎదుట తోపుబండ్లు పెట్టడం వల్ల వాహనాలు నిలిపేందుకు స్థలం లేదు. దీంతో రోడ్డుపై నిలపాల్సి వస్తోంది. పోలీసులు రోడ్డుపై నిలిపిన వాహనాలకు చలాను వేస్తున్నారు.

–రమణ, 5వ వార్డు

కమిషనర్ : పోలీసుల సహకారంతో గణేష్ భవన్ ముందు తోపుబండ్లు నిలపకుండా చూస్తాం

ప్రశ్న : 2వ వార్డులోని కాలనీకి మిషన్ భగీరథ నీరు సపరేట్ పైపులైన్ ద్వారా ఇళ్లకు సరఫరా చేయాలి.

– శాంతి, 2వ వార్డు

కమిషనర్ : సంబంధిత సిబ్బందిని పరిశీలనకు పంపించి మిషన్ భగీరథ నీరు ఇళ్లకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : ఆర్టీసీ బస్టాండ్ వెనుక బజారులో డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి.

–బచ్చు వెంకన్న, 3వ వార్డు

కమిషనర్ : డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించి శుభ్రం చేయిస్తా.

ప్రశ్న : 3వ వార్డులోని కాలువ వద్ద దోమలు విపరీతంగా ఉన్నాయి. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.

–రమణయ్య, 3వ వార్డు

కమిషనర్ : పారిశుద్ధ్య కార్మికులతో కాల్వలో ఆయిల్ బాల్స్ వేయించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : నలంద స్కూల్ బజారులో ఉన్న ఫర్టిలైజర్ గోదాంల వద్ద పెద్ద పెద్ద వాహనాలు రావడంతో ఉన్న మట్టిరోడ్డు గుంతలమయంగా మారింది. అలాగే ఆరోడ్డులో వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నాం.

–రవీందర్‌రెడ్డి, నలంద స్కూల్ బజార్

కమిషనర్ : సంబంధిత అధికారులను పరిశీలనకు పంపి వీధిలో ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు చర్యలు చేపడుతాం.

ప్రశ్న : 1వ వార్డులోని ఈశ్వరయ్య కిరాణం వద్ద మెయిన్ రోడ్డులో డ్రెయినేజీ మూయకపోవడంతో వాహనదారుల ప్రమాదాల బారిన పడుతున్నారు. తక్షణమే డ్రెయినేజీని పూడ్చించాలి.

–అంజాద్‌ఖాన్, ఇబ్రహీంపేట

కమిషనర్ : సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను పరిశీలన కోసం పంపిస్తా. మెయిన్ రోడ్డులో ఏర్పడిన డ్రెయినేజీ గుంతలను పూడ్చించే విధంగా చర్యలు చేపడుతాం.

పేదలకు వైద్యం అందుబాటులో ఉంచండి

- ఐఎంఏ వైద్యుల సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : ప్రైవేట్ ఆస్పత్రుల్లో పేదలకు వైద్యం అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఏ బిల్డింగ్‌లో వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆస్పత్రులకు అనారోగ్యంతో వచ్చిన రోగులకు వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అనవసరమైన వైద్య పరీక్షలు చేయకుండా పేద రోగులకు బాసటగా నిలవాలని సూచించారు. 'నేను నా మిర్యాలగూడ' కార్యక్రమంలో భాగంగా ప్రతి వైద్యుడు చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మిర్యాలగూడ అభివృద్ధిలో వైద్యులు కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు పద్మానాభరెడ్డి, ఇంటూరి శ్రీనివాసరెడ్డి, శేఖర్‌రెడ్డి, ముప్పారామారావు, జీవన జ్యోతి, శ్రీదేవిరెడ్డి, అంజయ్య, వాసంతి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పేరిట దోపిడీలకు పాల్పడిన బీఆర్ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

చింతపల్లి : గత బీఆర్ఎస్ ప్రభుత్వం సరైన ప్రణాళిక లేక ప్రాజెక్టుల పేరుతో దోపిడీలకు పాల్పడిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని పీకె.మల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి తాగు, సాగు నీటిని అందించి బీడు భూములను సస్యశామలం చేయాలని కోరారు. పార్టీలకతీతంగా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మండల నాయకులు శంకర్, సైదులు, జితేందర్, కృష్ణ, మల్లయ్య, రామకృష్ణ, జంగయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కరువు



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వే చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

హాలియా : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై మంగవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ప్రస్తుతం కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించలేదని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు కావడం లేదని, సర్వేలో తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వర్షిత్, చందు, జానీ, స్వప్న, సంధ్య తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీలు అమలయ్యేంత వరకు ఉద్యమిస్తాం



త్రిపురారం : సమావేశంలో మాట్లాడుతున్న పిన్నింటి శిరీష

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేసేంత వరకు ఉద్యమిస్తామని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారీ లచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షులు హన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ పట్టణ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, నాయకులు సీతారాంరెడ్డి, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, వనం మధన్‌మోహన్, కంచుకొమ్ముల వేణు, ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, రవిబాబు, భరత్, అజయ్, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత విధానాలు

త్రిపురారం : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని, బీజేపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి శిరీష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు పట్టుదలతో కృషి చేయాలన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకునే విధంగా కార్యకర్తలు లక్ష్యంతో ముందుకుసాగాలన్నారు. పానుగోటి హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమలో సిద్ధాంతి కృష్ణ, సమర్థపు నర్సింహ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆందోళన

మిర్యాలగూడ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దామరచర్ల మండలంలోని అద్దంకి– నార్కట్‌పల్లి రహదారి దెబ్బతిన్నదని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీఐటీయూ మండల కార్యదర్శి భైరం దయానంద్ అన్నారు. మంగళవారం అద్దంకి–నార్కట్‌పల్లి రహదారిపై నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కురుస్తున్న వర్షాలకు రహదారి వెంట డ్రెయినేజీ లేకపోవడంతో మురుగు అంతా రహదారిపైకి వస్తుండడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండలంలో అనేక పరిశ్రమలు ఉండడంతో వేలాది మంది ప్రయాణికులు తమ గమ్య స్థానాలకు వెళ్తుంటారని, రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ గ్రీవెన్స్ డే

చింతపల్లి : విద్యుత్ వినియోగదారుల సమస్యలపై నాంపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో బుధవారం విద్యుత్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉన్న వారు గ్రీవెన్స్ డేలో సమస్యలను విన్నపించుకోవాలని కోరారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

హాలియా : వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం రాత్రి హాలియా మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలగిరి(సాగర్) మండలంలోని యల్లాపురం గ్రామానికి చెందిన ఏనుగుల ఏడుకొండల్ యాదవ్ అనుముల స్టేజీ వద్ద నివాసం ఉన్న తన చిన్నమ్మ ఇంటి వద్దకు గత రెండు రోజుల క్రితం వచ్చాడు. మంగళవారం రాత్రి అనుముల స్టేజీ వద్ద ఉన్న జాతీయ రహదారిని ఏడుకొండలు దాటుతుండగా మిర్యాలగూడ నుంచి దేవరకొండ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుకొండలు తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అదే విధంగా హాలియా పట్టణంలోని మహేంద్ర షోరూం వద్ద జరిగిన మరో సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయలయ్యాయి. డీసీఎంను ఓవర్ టేక్ చేయబోయిన ఓ కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలం వద్దకు చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నల్లగొండ ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తుల సమాచారం తెలియదని, కేసు నమోదు కాలేదని ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న చౌగాని సీతారాములు

మిర్యాలగూడ : గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాములు అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తాటి చెట్టు ఎక్కుతూ అనేక మంది గీత కార్మికులు ప్రమాదవశాత్తు కిందపడి గాయాల పాలవుతూ , మృతిచెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు ప్రభుత్వ సేఫ్టీ మోకులు అందించాలని, మృతిచెందిన, గాయపడిన వారికి ప్రభుత్వం వెంటనే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ప్రభుత్వమే కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లక్ష్మయ్య, జాజుల అంజయ్య, లింగయ్య, వెంకన్న, పురుషోత్తం, నరహరి, లక్ష్మయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం



మిర్యాలగూడ టౌన్ : కోటయ్యకు సభ్యత్వం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి



పెద్దఅడిశర్లపల్లి : సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న పీఆర్‌టీయూ నాయకుడు

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తున్న ఏకైక సంఘం పీఆర్‌టీయూ టీఎస్ మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో బకల్‌వాడీ పాఠశాల, తుంగపాడులోని ఆదర్శ పాఠశాలలో పీఆర్‌టీయూ–టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం అనేక జీవోలను తీసుకవచ్చిన ఘనత పీఆర్‌టీయూ టీఎస్‌దేనన్నారు. ఇటీవల జరిగి ప్రమోషన్లు, బదిలీలు ప్రభుత్వంను ఒప్పించి ఇప్పించడంలో ప్రధాన భూమికను పోషించిన ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టీయూ టీఎస్ అని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ గతంలో మెరుగైన పీఆర్‌సీ సాధించడంలో సంఘం ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు భిక్షంగౌడ్, నర్సింహారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కోటయ్య, జాన్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కేతావత్ మూనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు గోపి, రమేష్ తదితరులున్నారు. రమేష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనర్లను పనిలో పెట్టుకుంటే కేసు

చింతపల్లి : మైనర్లను పనిలో పెట్టుకుంటే వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేస్తామని ఎస్ఐ యాదయ్య తెలిపారు. మండల పరిధిలోని ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా తనిఖీ చేశారు. మాల్ వెంకటేశ్వరనగర్‌లో రక్షిత బైక్‌పాయింట్‌లో మైనర్ బాలుడితో పనిచేయిస్తున్న బైక్ పాయింట్ యజమాని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పీహెచ్‌సీ తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

గుర్రంపోడు : మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(పీహెచ్‌సీ) మండల ప్రత్యేక అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రంలో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. రోగులతో స్నేహంగా మెలగాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వాయిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. కిరణ్‌కుమార్, ఎంపీడీఓ మంజుల, వైద్యాధికారి భవాని చక్రవర్తి, ఆర్ఐ మురళీకృష్ణ, అబీబ్

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ ఉద్యోగులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్లు బదిలీలు కాగా వారి స్థానంలో బదిలీపై వచ్చిన 12మంది ఉద్యోగులు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. మున్సిపల్ ఆర్ఓగా జిల్లెపల్లి జ్ఞానేశ్వరీ, యూడీఆర్ఐ ఆర్ఎం సొంబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా దండు శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జి. భాగ్యమ్మ, మాజీద్‌ఖాన్, దైద ఈశ్వర్, నాగరాజు, సీనియర్ అసిస్టెంట్‌గా శ్రవణ్‌కుమార్, సాజీ, జి. కల్పన, బిల్ కలెక్టర్‌గా ఎర్ర సైదులు, హెల్త్ అసిస్టెంటుగా జాఫర్ అలీలు బాధ్యతలను స్వీకరించారు.

హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలని ఫిర్యాదు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో విద్యార్థులతో మట్టి మోయించిన హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు మంగళవారం ఎంపీడీఓ రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులతో మట్టి మోయించిన విషయమై ఏబీవీపీ నాయకులు హెచ్‌ఎంను ప్రశ్నించగా దుర్భాషలాడినట్లు ఆ నాయకులు ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏబీవీపీ నాయకులు అఖిల్ తదితరులున్నారు.

దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేయాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

దేవరకొండ : దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రిని రెండు వందల పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులతో సమావేశమై వారు మాట్లాడారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలంటూ కొద్ది రోజులుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన నేపథ్యంలో ఆస్పత్రి సూపరింటిండెంట్ ఏజెన్సీ కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపి వేతనాలు పెంచుతామని ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. కార్మికులకు ప్రతినెల పెరిగిన వేతానాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూలూరి వెంకట్రాములు, మల్లయ్య, ప్రణయ్, బద్రమ్మ, రాణి, తారమ్మ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



బాధితులకు చెక్కు అందజేస్తున్న సైదులు

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, నరేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ వీరబాబు

పెద్దవూర : యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్ఐ వీరబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్రపవర్ ఆదేశానుసారం జాగృతి పోలీస్ బృందం కళాకారులతో ఆటాపాటా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు. గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, భ్రూణహత్యలు చట్టరీత్యా నేరాలన్నారు. విద్యార్థినులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రవేశ పెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ జ్యోత్స్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం



మిర్యాలగూడలో బీఎంఎస్ జెండా ఎగురవేస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నాగేంద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాగర్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ జెండాను ఆ సంఘం నాయకులు ఎగురవేశారు. అనంతరం బీఎంఎస్ నాయకులు ఆటో కార్మికులకు యూనియన్ సభ్యత్వాలతో పాటు గుర్తింపు కార్డులు అందజేశారు. ముందుగా పట్టణంలో ఆటో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీటీఎంఎం ఉపాధ్యక్షుడు ఎండీ హాబీబ్, బీఎంఎస్ జిల్లా కన్వీనర్ అశోక్‌రెడ్డి, డివిజన్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, బీఎంఎస్ నాయకులు మందడి మధుసూదన్‌రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షుడు బీమ్లానాయక్, పలువురు నాయకులు, ఆటో కార్మికులు, పాల్గొన్నారు.

యాద్గార్‌పల్లిలో..

మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామ సమీపంలో గల సాయితేజ పాల్వెంట్ అండ్ ఫ్రుడ్ ప్రొడక్ట్స్ వద్ద బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బీఎంఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బీఎంఎస్ పట్టణ అధ్యక్షుడు అందె శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవి, నాగయ్య, నాగేందర్, లింగయ్య, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.